

దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు మూడు ప్రాజెక్టులు

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్‌లో జిల్లా సంచలనం సృష్టించిందని సైన్స్ అధికారి జివిఎస్ సుబ్రహ్మణ్యం శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో భాగంగా కడప జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక దినోత్సవంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కు చెందిన మూడు ప్రాజెక్టులు దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యాయన్నారు. ప్రభుత్వ బాలికల జెడ్‌పి ఉన్నత పాఠశాల అమలాపురం (సోలార్ సెన్సార్ కాటిల్ షెడ్), జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వన్నే చింతలపూడి (ఇజి మిషన్స్ ఇన్ అవర్ డైలీ లైఫ్), జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నేదునూరు (ఫ్యూచర్ రోడ్స్ ఫర్ డెవలప్డ్ ఇండియా) పాఠశాలలు ఎంపికయ్యాయన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి కమల కుమారి తదితరుల సహకారంతోనే ఉమ్మడి జిల్లాలోని అత్యధిక ప్రాజెక్టులు ఎంపికయ్యాయని అన్నారు.

నూతనోత్సాహంతో కదన రంగంలోకి...

▸ ముగిసిన ఎస్ఎఫ్ఐ 24వ రాష్ట్ర మహాసభ ▸ భారీ ప్రదర్శన, బహిరంగ సభ



రాష్ట్ర మహాసభ నింపిన స్ఫూర్తితో నూతనోత్సాహంతో ఎస్ఎఫ్ఐ నాయకులు కదనరంగంలోకి వెళ్తున్నారు. భవిష్యత్ కర్తవ్యాలను నిర్ణయించుకుని విద్యారంగం పరిరక్షణ కోసం పోరాటాలకు సిద్ధమయ్యారు. కాకినాడలో మూడు రోజులు పాటు జరిగిన మహాసభ శుక్రవారం బహిరంగ సభతో ముగిసింది. చివరి రోజు అఖిలభారత నాయకుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. చివరి రోజు నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కాకినాడలో మూడు రోజులు పాటు ఉత్సాహంగా జరిగిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభ శుక్రవారంతో ముగిసింది. చివరి రోజున ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షుడు ఎన్‌పి.సాను మాట్లాడారు. దేశంలో విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కేంద్రలో బిజెపి సర్కారు విద్యారంగంపై చేస్తున్న దాడిని, కాషాయీకరణ జరుగుతున్న విధానాలను సభ దృష్టికి తీసుకొచ్చారు. వీటిపై ఉద్యమించాల్సిన అవసరాన్ని తెలిపారు. జెఎన్‌యుఎస్‌యు అధ్యక్షురాలు ఐషీఘోష్ దేశంలో ప్రస్తుతం విద్యావ్యవస్థ ఛిన్నాభిన్నంగా మారిన విధానాన్ని వివరించారు. మోడీ సర్కార్ వచ్చిన తరువాత విద్యారంగంలో వినాశకర మార్పులు వచ్చాయన్నారు. చరిత్రను మార్చి రాయడం వంటి చర్యలను వివరించారు. సమాజం ప్రమాదంలో పడిందని దీన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతన విద్యార్థులపైనే ఉందన్నారు. ఎస్ఎఫ్ఐ అఖిలభారత మాజీ అధ్యక్షులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిరంతరం విద్యారంగ సమస్యలపై పనిచేయడమే కాకుండా మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. యువత పెడదోవ పట్టకుండా ఉండాలంటే సమాజంలో అన్ని అంశాలపై ఎడ్యుకేట్ చేయాల్సిన అవసరాన్ని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, విద్యారంగ సమస్యలను విద్యార్థుల్లోకి తీసుకువెళ్లి వ్యతిరేకించేలా పనిచేయాలని సూచించారు.


ఉద్యమ స్ఫూర్తిని నింపిన నాయకుల ప్రసంగాలు

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభ సందర్భంగా పలువురు నాయకుల ప్రసంగాలు ఉద్యమ స్ఫూర్తిని నింపాయి. ఈ మహాసభలో తొలిరోజు పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బిజెపి సర్కారు అవలంబిస్తున్న విద్య వినాశకర విధానాలను వివరించారు. ఎయిడెడ్ విద్యావ్యవస్థ నిర్వీర్యమైన క్రమాన్ని తెలిపారు. వీటికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవశ్యకతను వివరించారు. కేరళలో అమలవుతున్న ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని తెలియజేవారు. విద్యాసంస్థల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ విధానాలను, ఫలితంగా ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యమవుతున్న తీరును వివరించారు. వీటికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరాన్ని వివరించారు. రెండో రోజు పిడిఎఫ్ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు హాజరై మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ నాయకుల నడవడిక ఎలా ఉండాలనే దానిపైన సూచనలు చేశారు. విద్యారంగంలో ప్రయివేటీకరణ విధానాలు, ప్రయివేటు యూనవర్శిటీలు పెరుగుదల వల్ల కలిగిన నష్టాలను వివరించారు. మరో పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి మాట్లాడుతూఈ ఏడాది చాలామంది విద్యార్థులు నూతనంగా ఎస్ఎఫ్ఐలోకి రావడం అభినందనీయమన్నారు. వారు గత వ్యక్తిగత నడవడిక, పద్ధతులను పూర్తి స్థాయిలో మార్చుకొని విద్యా సమస్యలు, విద్యార్థుల సమస్యలు, సమాజంలో జరిగే ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాటం చేయగలిగే పోరాట పటిమను అలవాటు చేసుకోవాలన్నారు. అలాగే పలువురు మాజీ నాయకులు, పలు ప్రజా సంఘాల నాయకులు హాజరై సౌహార్థ సందేశాలను ఇచ్చారు. ఆయా రంగాల్లో నెలొకొన్న సమస్యలు, ఐక్య ఉద్యమాల ఆవశ్యకతను వివరించారు. మూడు రోజులుగా ఉత్సాహంగా సాగిన మహాసభలో నాయకులు వారివారి జిల్లాల రిపోర్టులను, ఉద్యమంలో సాధించిన విజయాలను వివరించారు. భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుని సొంత జిల్లాలకు పయనమయ్యారు.



అందరి సహకారంతో మహాసభ విజయవంతం

అందరి సహకారంతో ఎస్ఎఫ్ఐ 24వ రాష్ట్ర మహాసభ జయప్రదమైందని, సహకారాలు అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.సూరిబాబు అన్నారు. ఏర్పాట్లపై ఆహ్వాన సంఘం తరపున సూరిబాబు మాట్లాడారు. 30 రోజులు వ్యవధిలోనే రాష్ట్ర మహాసభలకు ఏర్పాట్లు చేశామన్నారు. పలువురు విద్యార్థులు వాలంటీర్లుగా మహాసభలు విజయవంతానికి కష్టపడి పని చేశారన్నారు. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు అందించిన సాయం మరువలేనిదన్నారు. జెఎన్‌టియుకె విసి జివిఆర్ ప్రసాదరాజు, ఇతర పెద్దలు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.



భగత్‌సింగ్ చిత్రపటంతో విద్యార్థి



ఐక్యతను చాటుతూ...



డైరీ ఆవిష్కరణ



హాజరైన విద్యార్థులు



ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ ట్టి బాబు

బాలబాలాజీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి బాలబాలాజీ స్వామి ఆలయం ముద్రించిన 2024నూతన సంవత్సర క్యాలెండరు ను శుక్రవారం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టి బాబు, ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకష్ణ ఆవిష్కరిచారు. కార్యక్రమం లో పిచ్చిక శివ నాగ సత్యనారాయణ, కొమ్ముల రాము, కుసుమ శ్రీధర్, మద్దాలి సింగరా చార్యులు, ధర్మకర్తల మండలి సభ్యులు కొమ్ముల సూరిబాబు, జి.శ్రీనివాస్, దొరబాబు తదితరులు పాలుగున్నారు.

సిసి రోడ్డు పనులకు భూమి పూజ

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలోని 20వ వార్డులో పురపాలక సంఘం సాధారణ నిధులు రూ.16లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి శుక్రవారం భూమి పూజ చేశారు. ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్ కాలనీలో ఇప్పటికే అన్ని రోడ్లు వేసి అభివద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ విప్ పోతంశెట్టి వర ప్రసాద్, టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, ఎఎంసి డైరెక్టర్ షేక్ మస్తాన్, వైసిఇప నాయకులు పాలంగి కమల, మున్సిపల్ ఎఇ కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల రిలే నిరాహార దీక్షలు



మండపేటలో రిలే నిరాహారదీక్షలు చేస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-యంత్రాంగం

డిమాండ్ల పరిష్కారంకోసం అంగన్‌వాడీలు సమ్మె శుక్రవారం 18వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా తమ డిమాండ్లు పరిష్కరించాలని రిలే నిరాహార దీక్షలు చేసి అంగన్‌వాడీలు నిరసన తెలిపారు.

అమలాపురం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు సందర్శించారు. అనంతరం ఎంఎల్‌సి ఐవి మాట్లాడుతూ తెలంగాణలో కంటే అధిక వేతనాలు ఇస్తానన్న సిఎం జగన్ కనీసం తెలంగాణలో చెల్లిస్తున్న వేతనాలకు ఎంత వ్యత్యాసం ఉందో గమనించాలనిఅన్నారు. నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని అంగన్‌వాడీలు తమ సమస్యలు పరిష్కారం వరకు సమ్మె చేయాలన్నారు. సమ్మె శిబిరంలో పి.అమూల్య,విజయ, రత్నకుమారి, మణిమాల, దైవకప, బేబీ గంగారత్నం, ఐసిడిఎస్ ప్రాజెక్టుకు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు. **మండపేట** ప్రభుత్వం అంగన్‌వాడీల పట్ల తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని అంగన్‌వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కష్ణవేణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు చేపట్టిన రిలే నిరాహార దీక్షను కష్ణవేణి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు ఆదిలక్ష్మి, వరలక్ష్మి, రాణి తడితరిలులు పాల్గొన్నారు. **మామిడికుదురు** తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్ వాడీలు శుక్రవారం రిలే నిరహర దీక్షలు కొనసాగించారు ప్రభుత్వమొండి వైఖరి విడనాడి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. **రామచంద్రపురం** అంగన్‌వాడీ వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు నియోజకవర్గ మైనార్టీ బిసి సంఘం నాయకులు యాట్ల నాగేశ్వరరావు మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీక్షకు నియోజకవర్గం మైనార్టీ బీసీ సంఘం తరపున సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో యాట్ల నాగేశ్వరరావు, కానీల వీర భద్రరావు, పోతాబత్తుల విజయ్ కుమార్, కణితి రాంబాబు, గానాల సాయి తదితరులు ఉన్నారు. సమ్మె శిబిరంలో సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం అంగన్‌వాడీల సంఘ నాయకులు దుర్గ వరలక్ష్మి, జహీరా తదితరులు ప్రసంగించారు. రామచంద్ర మండలం కె.గంగవరం మండలం నుంచి అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు నిరసన శిబిరంలో పాల్గొన్నారు.**ముమ్మిడివరం** అంగన్ వాడీల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మెను కొనసాగిస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అధ్యక్ష కార్యదర్శులు దుర్గా మల్లేశ్వరి, జయలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్ వాడి వర్కర్లు రాష్ట్ర పిలుపులో భాగంగా రిలే దీక్ష చేపట్టారు. వీరికి సిఐటియు జిల్లా కార్యదర్శి దుర్గా ప్రసాద్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు పాము బాలయ్య మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ అంగన్ వాడీ లు ఐక్య పోరాటాలతో కనీస వేతనం రూ.26 వేలు, సమాన పనికి సమాన వేతనం, గ్రాట్యుటీ అమలు తో పాటు ఉద్యోగ భద్రత వంటి హామీలు సాధించే వరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ రిలే దీక్షలో సుబ్బలక్ష్మి, హైమావతి, టి.శ్రీదేవి, తలుపులమ్మ, జి.మంగాయమ్మ, విజయ రత్న కుమారిలతో పాటు సుమారు 500 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



అమలాపురంలో అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలుపుతున్న ఎంఎల్‌సి ఐవి



మామిడికుదురులో అంగన్ వాడీలు రిలే నిరాహర దీక్షలు



రామచంద్రపురంలో అంగన్‌వాడీలకు మద్దతు తెలుపుతున్న మైనార్టీ బిసి సంఘ నేతలు



ముమ్మిడివరంలో అంగన్‌వాడీల నిరాహార దీక్షలు



పరిశీలిస్తున్న ఎంఎస్ఓ సుబ్బరాజు

గ్యాస్ కనెక్షన్‌కు ఇకెవైసి నమోదు పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలోని మండపేట గ్యాస్ కంపెనీ వద్ద జరుగుతున్న ఇకెవైసి ప్రక్రియను ఎంఎస్ఓ సుబ్బరాజు శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఇకెవైసి లబ్ధిదారుల అడ్రస్ వివరాలు సరి చేయడం కోసమే జరుగుతుందన్నారు. గ్యాస్ కనెక్షన్ కు ఇకెవైసి చేయాలని ప్రభుత్వం నిబంధనల నేపథ్యంలో గ్యాస్ కంపెనీలకు వెళ్లవలసిన అవసరం లేకుండానే ఆన్లైన్ లోనూ ఇకెవైసి చేసుకోవచ్చునన్నారు. ఇకెవైసి చేసుకునేందుకు నిర్ణీత గడువు అంటూ ఏమీ లేదని ఎప్పటికైనా చేసుకొనవచ్చునన్నారు. గ్యాస్ ఇంటికి తీసుకువచ్చే డెలివరీ బాయ్ దగ్గగా లేదా %Garu: myhp gas.in, mylpg.in% ఆన్లైన్ లోను చేసుకొనే ఆప్షన్ ఉందన్నారు. **ముమ్మిడివరం** ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు సంబంధించి వినియోగారులకు ఇకెవైసి నమోదుకు ఎటువంటి గడువు తేది లేదని మండల సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ ఎన్.భారతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని కోసం వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీల వద్దకు రావలసిన అవసరం లేదని, ఆయా ఏజెన్సీల డెలివరీ బాయ్‌లు నేరుగా లబ్ధిదారుల ఇంటికే వచ్చి వారి వద్ద ఉన్న మొబైల్ ఫోన్ ద్వారా ఇకెవైసి విధంగా చర్యలు చేపట్టామన్నారు.

ఇవిఎంల వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-ఆలమూరు

ఇవిఎంల వినియోగంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఆలమూరు ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్, తహశీల్దార్ ఐపి.శెట్టి అన్నారు. బడుగువానిలంకలో రెవెన్యూ కార్యాలయం వద్ద నమూనా ఇవిఎం స్క్రీన్ పనితీరుపై స్థానిక ప్రజలకు ఆయన ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన వారు తప్పనసరిగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా నమూనా ఈవిఎం పరికరాన్ని ఇక్కడ ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ద్వారా ఎలా ఓటు వెయ్యాలో అవగాహన కల్పించే ఉద్దేశంతో గ్రామ రెవెన్యూ కార్యాలయం వద్ద నమూనా మిషన్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిటి జానకి రామయ్య, విఆర్ఓ లక్ష్మణ్ కుమార్, ఎంపిటిసి సభ్యురాలు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్టూన్'నిజం'



మెడికల్‌సీట్లస్కామ్‌లో డాక్టర్ చేసినోడి దగ్గరకెళ్లి ఆపరేషన్ ఎవరు చేయించుకున్నారమ్మా మరి?

బోస్ ఇంటి వద్ద అభిమానుల సందడి

ప్రజాశక్తి-రామచంద్రపురం



పిల్లి సూర్య ప్రకాష్‌కు అభినందనలు తెలుపుతున్న వైసిపి అభిమానులు

వైసిపి రామచంద్రపురం ఎంఎల్ఎ టిక్కెట్ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ తనయుడు పిల్లి సూర్యప్రకాష్‌కు ఖరారు అయిందన్న విషయం తెలుసుకున్న బోస అభిమానులు వైసిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పట్టణంలోని పార్టీ కార్యాలయానికి శుక్రవారం చేరుకున్నారు. పలువురు పూల బొకేలతో సూర్యప్రకాశ్ ను కలిసి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఎంపీ బోస్‌కు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సూర్య ప్రకాష్‌ని కలిసిన వారిలో పట్టణ వైసిపి నాయకులు గాదంశెట్టి శ్రీధర్, వెంకటాయపాలెం సర్పంచ్ ఎల్లమిల్లి సతీష్ కుమారి, దళిత నాయకులు రేవు నాగేశ్వరరావు, గుబ్బల శ్రీనివాస్, బిసి సంఘం నాయకులు జుత్తుగ శ్యాంప్రసాద్, కె.గంగవరం మండలం రామచంద్రాపురం మండలాల నుంచి పలువురు వైసిపి కార్యకర్తలు అభిమానులు ఉన్నారు. వారంతా సూర్యప్రకాశ్ ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్తలు స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు.

3న విజయవాడలో 'పంచాయతీ రాజ్' సదస్సు

ప్రజాశక్తి-అంబాజీపేట

వచ్చే నెల జనవరి 3 న విజయవాడలో ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించిందనిమాచవరం సర్పంచ్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షురాలు నాగాబత్తుల శాంతాకుమారి తెలిపారు. ఆమె శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి.రాజేంద్రప్రసాద్ మరియు సర్పంచ్ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు అధ్యక్షతన విజయవాడ లో ఈ సదస్సు ఏర్పాటు చేయాలని ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించిందన్నారు. సమావేశానికి రాష్ట్రం లో 12,918 గ్రామాల నుంచి రాజకీయాల కతీతంగా ప్రస్తుత మరియు మాజీ సర్పంచులను, ఎంపిటిసి సభ్యులను, జెడ్‌పిటిసి సభ్యులను, ఎంపిపిలను, జిల్లా పరిషత్ ఛైర్మన్‌లను మరియు పట్టణాలలో ప్రాతినిధ్యం వహిస్తున్నటు వంటి కౌన్సిల ర్లను, కార్పొరేటర్లను ఆహ్వానించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకు రావడానికి రాష్ట్ర పంచాయతీరాజ్ సద స్సుకు ప్రతిపక్ష నేత మాజీ సిఎం చంద్ర బాబును రాష్ట్ర కమిటీ ఆహ్వానించిందన్నారు.

30న 'మండపేట' మునిసిపల్ సమావేశం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈ నెల 30న శనివారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సమావేశంలో జరుగుతుందని మునిసిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి శుక్రవారం తెలిపారు. ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, అధికారులు విధిగా హాజరుకావాలని ఆమె కోరారు.

'ఎస్‌టియు' ఎపి వజ్రోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మామిడికుదురు

మామిడికుదురు హైస్కూల్ నందు మండల ఎస్‌టియు శాఖ ఆధ్వర్యంలో 2024 జనవరి 12, 13 తేదీల్లో కర్నూల్ ఎగ్జిబిషన్ ప్రాంగణం లో జరిగే ఎపి ఎస్‌టియు 75వ వజ్రోత్సవ సంబరాలు పోస్టర్లను కరపత్రాలు హైస్కూల్ హెచ్ఎం చిట్టినీడి నిరంజని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మండల శాఖ అధ్యక్షులు కారుపల్లి కళ్యాణ్ బాబు, ప్రధానకార్యదర్శి కొమ్ముల వీర రాఘవరావు, మట్టా నాగరాజు, జివివి.సత్యనారాయణ మానుపాటి మునీశ్వరావు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మామిడికుదురు హైస్కూల్లో పోస్టర్ ఆవిష్కరణ

భూరక్షణ చట్టం రద్దుకు న్యాయవాదుల డిమాండ్

రిలే నిరాహార దీక్ష చేసిన న్యాయవాదులు
మద్దతు తెలిపిన ఎంఎల్‌సి ఐవి

ప్రజాశక్తి-అమలాపురం

ఆంధ్రప్రదేశ్ భూరక్షణ చట్టం రద్దును కోరుతూ న్యాయవాదులు అమలాపురం కోర్టు ఎదురుగా రోడ్డు పక్కన రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. నెల రోజులుగా వివిధ రూపాలలో న్యాయవాదులు నిరసన తెలుపుతున్నారు. కోర్టు వద్ద ఏర్పాటు చేసిన న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలో శుక్రవారం ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఓ పక్క అంగన్‌వాడీలు, మున్సిపల్ వర్కర్లు న్యాయవాదులు సమ్మె చేస్తున్న ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు. జగన్ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న వాలంటీర్లు కూడా సమ్మెకు సిద్ధమవుతున్నారని అయినా ముఖ్యమంత్రి లో ఏ విధమైన చలనం లేకపోవడం దారుణమని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని, భూరక్షణ చట్టాన్ని రద్దు చేయాలని, న్యాయవాదుల పక్షాన నిలవాలని, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు నశించాలని, వ్యయ్ వాంట్ జస్టిస్ అని న్యాయవాదులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో యమ్.లక్ష్మణరావు, బాబీ, కెవిఎస్.ప్రసాద్, ఆర్.శ్రీనివాస్, కాకర రాజారావు, కె.శేషగిరి రావు, ఎం.రవిరామ్, బి.భాస్కర్ జోగేష్, ఎండి.అజామ్, ఎం.ఆదినారాయణరావు, ఎస్.చిన వెంకటేశ్వర రావు,ఎ.సురేష్, సిహెచ్.అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రిలే నిరాహార దీక్ష చేస్తున్న న్యాయవాదులకు సంఘీభావం తెలుపుతున్న ఎంఎల్‌సి ఐవి

జగనన్న విద్యా దీవెన నిధుల విడుదల

ప్రజాశక్తి-అమలాపురం

పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరిగిన బహిరంగ సభ నుండి సిఎం జగన్ జులై 2023 నుండి సెప్టెంబర్ 2023 వరకు నాలుగో విడత త్రైమాసికానికి జగనన్న విద్యా దీవెన నిధులను బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాకు జమ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అమలాపురం కలెక్టరేట్ నందు జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ మాట్లాడుతూ అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, విద్యా కానుక, విదేశీ విద్యా దీవెన వంటి విశిష్ట కార్యక్రమాల అమలు ద్వారా నర్సరీ నుంచి పీజీ వరకు విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చి అతిపెద్ద సామాజిక మార్పుకు రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికిందన్నారు. పేద పిల్లల చదువు లు తల్లిదండ్రులకు భారం కాకూడ దనే జగనన్న విద్యా దీవెన పథకం అమలు చేయడం జరుగుతోందన్నారు. జిల్లా వ్యాప్తంగా 4 విడత త్రైమాసికంలో 28,219 మంది విద్యార్థినీ, విద్యార్థులకు రూ.21 కోట్ల,24 లక్షల 96 వేల 686 లు, జమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసు కోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సూచించారు. హితకారిణి సమాజం ఛైర్మన్ కాశీ బాల ముని కుమారి, పురపాలక సంఘ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి ప్రసంగించారు. కార్యక్రమం లో వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ క్యాలెండర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

యుటిఎఫ్ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను శుక్రవారం భీమనపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. పాఠశాల హెచ్ఎం ఎన్.సత్యనారాయణ చేతుల మీదుగా క్యాలెండర్లు, స్టిక్కర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఆత్రిలి సురేష్ కుమార్, కామన మధుసూదనరావు, అరవవాయుడు, కె.జార్జ్, జె.సుదర్శనరావు, కె.రమేష్, కె.కళావతి, పి.నిర్మలకుమారి,



ఉప్పలగుప్తం భీమనపల్లిలో క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

పి.జ్యోత్స్న, జిఆర్‌కె.స్వామి తదితరులు పాల్గొన్నారు. అలమూరు మండల విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబైల్ ఆఫీసర్లతో శుక్రవారం యుటిఎఫ్ క్యాలెండర్, స్టిక్కర్లు మండల శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ సేవలను అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు పి.షాలెరాజు, సుబ్బరాజు, యుటిఎఫ్ నాయకులు వైవివి రమణ, అద్దరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



అలమూరులో యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

హామీల అమల్లో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-మండపేట

ఎన్నికల హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబుతో కలిసి ఆయన మాట్లాడుతూ టిడిపి మేనిఫెస్టో వెబ్‌సైట్ నుంచి తొలగించారని వైసిపి నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. 72 శాతం పూర్తయిన పోలవరాన్ని నేటికీ ప్రభుత్వం పూర్తి చేయలేదన్నారు. ప్రభుత్వం అన్ని రకాల పన్నులు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరగ్గొడుతుందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిందన్నారు. నియోజకవర్గంలో ఇసుక, గ్రావెల్ దోపిడీ గత రెండు నెలల నుంచి జరుగుతున్నా దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వం, అధికారులు విఫలమయ్యారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, పిల్లా తాతాలు, వర్మ పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-కాట్రేనికోన

మండల పరిధిలోని రాజానగరం, నాగాపట్నం, గచ్చకాయలపోర, చిర్రయానాం, పల్లం గ్రామాల్లో "బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ఆయా గ్రామాల బూత్ ఇంఛార్జిల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా టిడిపి నాయకులు, పిఏ మాజీ మత్య శాఖ కార్పొరేషన్ చైర్మన్, కాశీ శ్రీనివాస్, నియోజకవర్గం పరిశీలకులు పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు హాజరయ్యారు పార్టీ ప్రవేశ పెట్టిన మినీ మ్యానీ ఫెస్టోలోని సూపర్ సిక్స్



కరపత్రాలు అందజేస్తున్న టిడిపి నాయకులు

పథకాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్య క్రమం లో జంగా శ్రీనివాస్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు,భూత ఇంచార్జ్ లు త‌ది తరులు పాల్గొన్నారు.

వైసిపి యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా ప్రసాద్

ప్రజాశక్తి-ఆత్రేయపురం

జిల్లా వైసిపి యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా ర్యాలి గ్రామానికి చెందిన పువ్వల వర ప్రసాద్ నియమితులయ్యారు.. ఈ మేరకు శుక్రవారం నియామక ఉత్తర్వులు అందుకున్నట్లు ఆయన పేర్కొన్నారు తన నియామకానికి కృషి చేసిన ఎంఎల్ఎ జగ్గిరెడ్డికి ప్రసాద్ అభినందనలు తెలిపారు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేస్తానని ప్రసాద్ తెలిపారు.

నాణ్యమైన దిగుబడులు సాధించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు పాటించి రబీ సీజన్‌లో రైతులు నాణ్యమైన అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ పరిశోధనా స్థానం అధిపతి డాక్టర్ వి.మురళీకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ పరిశోధనా స్థానంలో నిర్వహించిన 'శిక్షణ-సందర్శన' సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో వరి, అపరాలు, మొక్కజొన్న, చిరుధాన్యాలు నాణ్యమైన అధిక దిగుబడులు సాధించేలా కృషి చేయాలని అన్నారు. నారుమళ్లు, వెదజల్లే విధానాలపై, ఎరువులు, కలుపు నివారణ, సస్యరక్షణ విధానాలపై అవగాహన పెంచడం ద్వారా అధిక దిగుబడులు సాధించాలని అన్నారు.

ఉరితాళ్లు బిగించుకుని నిరసన



మండపేటలో ఉరి తాళ్లతో కార్మికుల నిరసన, కార్యక్రమంలో పాల్గొన్న కె.కృష్ణవేణి తదితరులు

ప్రజాశక్తి-యంత్రాంగం

సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమ్మె చేస్తున్నారు. శుక్రవారం సమ్మె నాలుగో రోజుకు చేరింది. **మండపేట** మున్సిపల్ కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు న్యాయమైన డిమాండ్లు తక్షణం పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 4వ రోజుకు చేరుకుంది. కార్మికులు మెడకు ఉరితాడు వేసుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం నూకల బలరాం, కె.కృష్ణవేణి మాట్లాడుతూ కనీస వేతనం రూ.26వేల రూపాయలు ఇవ్వాలని, సిఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నెరవేర్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఇఎస్ఐ, పెంషన్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు కొమరపు నరేంద్ర కుమార్, బంగారు కొండ, లోవరాజు, విజయ్, సవరపు సరోజినీ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** మున్సిపల్ కార్మికుల రాష్ట్రవ్యాప్తి పిలుపు మేరకు రామచంద్రపురంలో సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. శుక్రవారం సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం, గోరిపర్తి నాగ భూషణం కార్మికులతో కలిసి మాట్లాడారు. సమ్మెలో పిల్లి వెంకటరావు, గుత్తుల తాతారావు, మేడిశెట్టి నాగబాబు, గోదిశెట్టి భీమశంకర్, ముత్యాల నాగరాజు, గూడుపు చిన్న అప్పారావు, మండలపల్లి వినోద్ తదితర కార్మికులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం తక్షణమే చర్యలు జరపాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్ డిమాండ్ చేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం ఎదుట మున్సిపల్ కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెట్టా శివ ప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరసన సమ్మె 4వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో భాగంగా కార్మికులు మెడకు ఉరి వేసుకుని నిరసన తెలిపారు. శిబిరాన్ని సందర్శించి దుర్గా ప్రసాద్ కార్మికుల నుద్దేశించి మాట్లాడుతూ డిమాండ్లను పరిష్కరించి పక్షంలో అత్యవసర సేవలు తాగునీటి సరఫరా, విద్యుత్ వంటి సేవలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. సమ్మె చేస్తున్న కార్మికులకు వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు పాము బాలయ్య, టిడిపి నాయకులు సత్తి నూకరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు జె.సత్యనారాయణ, సీతారామ రాజు, పలివెల రాంబాబు మద్దతు తెలిపారు. మున్సిపల్ కార్మికులు ఎస్.అరుణ్ కుమార్ నక్కా అరుణ్ కుమార్, ఎం.శ్రీనివాసరావు, కాశి జార్జి, జి.రమేష్, ఎస్.శరత్, ఎ.సత్తిబాబు, వెంకట రమణతో కార్మికులు పాల్గొన్నారు.



రామచంద్రపురంలో సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులు



ముమ్మిడివరంలో మెడ కు ఉరి తాడు వేసుకుని మున్సిపల్ కార్మికుల నిరసన

అన్నిరంగాల్లోనూ బిసిలకు ద్రోహం

ప్రజాశక్తి-రాజోలు

రాష్ట్ర వ్యాప్తంగా బిసిలకు అన్ని రంగాల్లో ద్రోహం చేస్తున్న సిఎం జగన్‌కు బుద్ధి చెప్పాలని టిడిపి రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్ అన్నారు. రాజోల్ గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ టిడిపి ఛైర్మన్ పదవికి బిసిలు పనికిరారా అని ప్రశ్నించారు.



చెల్లుబోయిన శ్రీనివాస్

బిసి సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించడం, ఆదరణ లాంటి 30కి పైగా సంక్షేమ పథకాల రద్దు, బిసి రిజర్వేషన్లను 34 నుంచి 24 శాతానికి తగ్గింపు, అనేక రాజ్యాంగబద్ధ పదవుల్లో బిసిలను దూరం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. 70 వేలకు పైగా బిసి బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయలేదన్నారు. బిసిలకు మేలు చేస్తామని అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు మాత్రం ఇవ్వలేదని విమర్శించారు. చేతివృత్తిదారులకు సబ్సిడీ రుణాలు, ఆదరణ పథకాన్ని, రాయితీ రుణాలు, విదేశీ విద్య, ముఖ్యమంత్రి ఉద్యోగ ఇన్సూరెన్స్‌లు అటకెక్కించారని అన్నారు. రానున్న రోజుల్లో జగన్‌కు బిసిలు బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం

పబ్లిక్ ప్రదేశాల్లో, రోడ్లపై పుట్టినరోజు పేరు చెప్పి, మరో సందర్భం చెప్పి కేకులు కట్ చేయడం, రోడ్లపై న్యూసెన్స్ చేయడం వంటివి చేస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని అమలాపురం డిఎస్‌పి అంబికా ప్రసాద్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ఉత్తర్వులు అమలులో ఉన్నాయన్నారు. అమలాపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అమలాపురం పట్టణం, అమలాపురం తాలూకా ఉప్పలగుప్తం, అల్లవరం, ముమ్మిడివరం, ఐ. పోలవరం మరియు కాట్రేనికోన పోలీస్ స్టేషన్ల పరిధిలో జిల్లా పబ్లిక్ ప్రదేశాల్లో పుట్టినరోజు కేక్ కట్ చేసే కార్యక్రమం ఒకటి జరిగినట్లుగా అమలాపురంలో కొంతమంది తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు.

కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

దేశంలోనూ రాష్ట్రంలోనూ సుస్థిర పాలన కాంగ్రెస్ వల్లే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలిశెట్టి హరిబాబు అన్నారు. కాకినాడలో శుక్రవారం నిర్వహించిన జాతీయ కాంగ్రెస్ శతాబ్ది ఉత్సవాలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు ఆధ్వర్యంలో మోటార్ సైకిళ్ల పై ర్యాలీగా కాకినాడ తరలి వెళ్లారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి
నలుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - నల్లజర్ల

మండలంలోని అచ్చన్నపాలెం 16వ నంబరు జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా, మరో నలుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ప్రమాదానికి సంబంధించి వివరాలు...యలమంచిలి మండలం కొక్కిరాపల్లి గ్రామానికి చెందిన ఐదుగురు భవానీ మాలదారులు విజయవాడ కనకదుర్గమ్మ గుడికి కాలినడకన బయలుదేరారు. ఈ నేపథ్యంలోనే నల్లజర్ల మండలం అచ్చన్నపాలెం గ్రామ సమీపంలో రోడ్డు ప్రక్కన మార్జిన్‌లో నడిచి వెళుతున్న వీరిని లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గొర్లె నాని(28) అక్కడికక్కడే మృతి చెందగా, మొటూరి లక్ష్మణరావు, సుబిరెడ్డి లక్ష్మణరావు, గొర్లె అచ్చం నాయుడు, గొర్లె శ్రీను తీవ్ర గాయాలపాలయ్యారు. గాయాలపాలైన వీరిని 108లో ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో
ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

బైకుపై వెళుతున్న ఇద్దరు యువకులు శుక్రవారం వి.కె.రాయపురం-మాధవపట్నం రోడ్డులో గోతుల్లో పడడంతో తీవ్రంగా గాయపడ్డారు. వారిని అత్యవసర వైద్యం నిమిత్తం ప్రత్యేక వాహనంలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాకినాడ సామర్లకోట ప్రయాణించే వాహనదారులు నిత్యం భారీ గుంతలలో పడి తీవ్ర గాయాలు పాలవుతుండగా, కొందరి ప్రాణాలు సైతం పోతున్నాయని ప్రయాణికులు, వాహనదారులు చెబుతున్నారు. ప్రభుత్వం కాకినాడ-సామర్లకోట రోడ్డుకు మోక్షం కలగజేయాలని పలువురు కోరుతున్నారు.

రెండు స్కూలు బస్సులు సీజ్

ప్రజాశక్తి-రౌతులపూడి

ముసళ్ల నుంచి నిబంధనలు పాటించని రెండు స్కూల్ బస్సులపై కేసు నమోదు చేసి రూ.లక్షా 15 వేల జరిమానా విధించి వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు జరిగిందని ఎంఇఒ.శ్రీనివాస్ తెలిపారు. మరో వాహనాన్ని తనిఖీ చేసి రూ.30 వేల ఫైన్ విధించి కేసు నమోదు చేశామన్నారు

కబేళాపై కేసు నమోదు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండల కేంద్రమైన జగ్గంపేట శివారు జె.కొత్తూరు రోడ్డులో నిర్వహిస్తున్న పశువుల కబేళాపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ నాగార్జున రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మల్లిశాలకు వద్ద పశువుల కబేళా నిర్వహిస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు దాడి చేశామన్నారు. ఆ ప్రదేశంలో ఉన్న 6 పశువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కబేళా నిర్వాహకులు పైడిమళ్ల రాజు, సహాయకుడు కొత్తపల్లి రాంబాబుపై కేసు నమోదు చేశామన్నారు.

బస్సు, వ్యాన్ ఢీకొని
పలువురికి గాయాలు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం బండారులంక మాడ వారి సెంటర్ లో శుక్రవారం ఆర్టీసీ బస్సు, ఐషర్ వ్యాన్ ఢీకొన్న ప్రమాదంలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. అమలాపురం నుంచి రాజమహేంద్రవరం వైపు వెళుతున్న అల్ట్రా పల్లె వెలుగు బస్సు ఎదురుగా వస్తున్న వ్యాన్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సులో ఉన్న కొంతమంది ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి. 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గాయాలైన వారికి ప్రథమ చికిత్స అందించారు. అమలాపురం తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం స్వాధీనం : నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి - తాళ్లరేవు

జాతీయ రహదారి 216పై తనిఖీలు నిర్వహిస్తుండగా కోరంగి పోలీసులకు 109 మద్యం బాటిళ్లతో నలుగురు వ్యక్తులు పట్టుబడినట్లు కోరంగి ఎస్ఐ రవికుమార్ తెలిపారు. అనకాపల్లి జిల్లా మునగపాకకు చెందిన దాడి వినోద్, పెంటకోట హరీష్, మల్ల తేజ, వేగి సాయి ఒక కారులో రూ.50 వేల విలువైన 109 మద్యం బాటిళ్లను తరలిస్తుండగా కాకినాడ రూరల్ సిఐ శ్రీనివాస్ ఇచ్చిన సమాచారం మేరకు వారిని అరెస్టు చేసినట్లు చెప్పారు. రూ.6 లక్షల విలువ చేసే కారు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తులను కాకినాడ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుకు తరలించారు. ఈ దాడుల్లో సిబ్బంది చిట్టిబాబు, సురేష్, సూర్యచంద్ర పాల్గొన్నారు.

పెసరట్టు ఏసురాజు మృతి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండల కేంద్రం ఆత్రేయపురం కాలువ రేవులో హోటల్ వ్యాపారం నిర్వహిస్తూ అందరికీ పెసరట్టు ఏసు రాజుగా సుపరిచితుడైన ఏసురాజు శుక్రవారం ఉదయం హఠాన్మరణం చెందారు. సంక్రాంతికి హైదరాబాదు నుంచి ఈ ప్రాంతాలకు వచ్చిన పలువురు ఏసు రాజు హోటల్లో రుచులు చూడకుండా తిరిగి ప్రయాణం అయ్యేవారు కాదు. పలువురు సినీ కళాకారులు కూడా ఏసు రాజు హోటల్లో వండిన ఉప్మా పెసరట్టు రుచి చూడేందుకు ఆసక్తి చూపేవారు. ఏసు రాజు మృతి పట్ల గ్రామ నాయకులు ముదునూరి రామరాజు, పిఎస్.రాజు ,చిలువూరి బాబిరాజు, గబ్బర్ సింగ్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు

జీవవైవిధ్యంలో
సమతుల్యత అవసరం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

వైవిధ్యం కలిగిన అనేక జీవ వృక్షజాతులు కలిసి మనుగడ సాగించడమే జీవ వైవిధ్యమని దీనిలో సమతుల్యత తప్పి తింటే దాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయని న్యాయవాది యనమల రామం పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బిసి క్లబ్ వారి సంపుటం ఆధ్వర్యంలో అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అడబాల రత్న ప్రసాద్ పాల్గొన్నారు.

యానాం వార్తలు

వికలాంగుల పాఠశాల పరిశీలన

ప్రజాశక్తి - యానాం

స్థానిక బీచ్ రోడ్‌లో ఉన్న మానసిక వికలాంగుల పాఠశాలను పుదుచ్చేరి డిపార్ట్మెంట్ ఆఫ్ ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ డైరెక్టర్ ముత్తు మీనా శుక్రవారం సందర్శించారు. పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలపై ప్రిన్సిపల్ ఎస్.ఎ.నాయుడును అడిగి తెలుసుకున్నారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్‌వి రెడ్డి మానసిక వికలాంగులకు ప్రత్యేక వసతులు సమకూర్చి, సేవలు అందిస్తున్న విధానంపై అభినందించారు. అనంతరం కొంత సమయం పాటు పిల్లలతో ముచ్చటించారు. తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ మేరీ, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ కె.శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ముమ్మిడివరంలో ఎస్ఎస్ఎ సమ్మెకు మద్దతు తెలిపిన మాజీ ఎంఎల్ఎ ఆనందరావు

ఎస్ఎస్ఎలను విద్యాశాఖలో విలీనం చేయాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి క్రమబద్ధీకరించాలని టిడిపి మాజీ ఎంఎల్ఎ ఉయ్యాలవాడ ఆనందరావు డిమాండ్ చేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఎంఆర్సి కళాశాలలోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో రాష్ట్ర జెఎసి పిలుపులో భాగంగా చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా పదో రోజైన శుక్రవారం ఆనంద రావు సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.10 లక్షలకు పెంచాలని, హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వంటా వార్పు ద్వారా నిరసన వ్యక్తం చేసిన వీరికి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఎంఇఒ 1 మరియు 2లు సంఘీభావం తెలిపారు. అంతేకాకుండా ఎస్‌టియు, యుటిఎఫ్ సంఘాలతో పాటు కార్మిక సంఘాలు సిఐటియు నాయకులు జి.దుర్గాప్రసాద్ మద్దతు తెలిపారు. ఈ సమ్మెలో సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల టిడిపి తోనే సాధ్యం

ప్రజాశక్తి-కొత్తపేట

పేదల సొంత ఇంటి కల టిడిపి తోనే నెరవేరుతుందని టిడిపి నాయకులు అన్నారు. కంఠం శెట్టి శ్రీనివాసరావు, ముత్యాల బాబ్జి తదితరులు శుక్రవారం కొత్తపేటలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. జగనన్న కాలనీలు, పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ వైసిపి నేతలు ప్రచార ఆర్భాటాలు తప్ప లబ్ధిదారులకు ఒరిగింది ఏమీ లేదని విమర్శించారు. ఈ నియోజకవర్గంలో 17,000 మందికి ఇళ్ల పట్టాలు అందించామని చెబుతున్న వైసిపి నేతలు ఇప్పటికీ ఆ కాలనీలలో కనీస వసతులు మౌలిక సదుపాయాలు కల్పించలేకపోయారన్నారు.

ఎస్ఐకు ఎంపికైన శ్రీలతకు అభినందన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎన్.కొత్తపల్లి సర్పంచ్ కుంచె చిట్టికుమారి చిన్నిల కుమార్తె శ్రీలత ఎస్ఐ ఉద్యోగానికి ఎంపికైంది. శ్రీలత ఎన్.కొత్తపల్లి సచివాలయంలో మహిళా పోలీస్‌గా పని చేస్తోంది. దీంతో ఎస్ పి ఎస్.శ్రీధర్ శుక్రవారం శ్రీలతను అమలాపురం ఎస్‌పి కార్యాలయంలో సత్కరించి అభినందించారు. ఎస్‌పితో పాటు శ్రీలతను అడిషనల్ ఎస్‌పి ఎస్.ఖాదర్ బాషా, డిఎస్‌పి ఎం.అంబికా ప్రసాద్ పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.



శ్రీలతను అభినందిస్తున్న ఎస్‌పి శ్రీధర్